# తల్లీ గిరిజా

*రాగం: నవమాలిక (నిరోష్ఠక)* *తాళం: ఆది*

*పల్లవి:* తల్లీ! గిరిజా! తరగని కరుణా!
హరునే గెలిచే జాణా!

*అ.ప:* ఎద ఎదలో గల వెలుగా!
ఇదిగిదిగో నిను గనెదా!

*చరణం:*

1. గలగల సాగే నదిలో జననీ!
చేలో కదిలే చిగురులలో
చిలుకల ఈ కిలకిలలో
కడలి క-డా ఇసుకలలో

2. చక చక సాగే కలలో కథగా
నీ శ్రీ గిరియే జనులకు తోచే
గురుచరణా శ్రయగతిచే
అదియే సచిదానందదగా